సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 19 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 24.04.2025 |
|---|---|---|---|---|

## రజతోత్సవం.. మరో చరిత్ర

- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2 లో

# భూ భారతితో.. భూములు భద్రం

- స్టేషనన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘణపురం, రఘునాథపల్లిలో సదస్సు

**లింగాలఘణపురం/రఘునాథపల్లి, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంతో భూములు భద్రంగా ఉంటాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాలఘణపురం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద, రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు వేరువేరుగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి అన్నారు. తెలంగాణ రాకముందు గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ భూమిని సాదా బైనామల ద్వారా కొనుగోలు చేసి గత 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ.. 12 అక్టోబర్ 2020 నుంచి 10 నవంబర్ 2020 మధ్య కాలంలో తమ భూముల క్రమబద్ధీకరణ కోసం దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నా కూడా ధరణి ద్వారా ఆ దరఖాస్తులకు పరిష్కారం లభించలేదన్నారు. కానీ ఈ భూ భారతి ద్వారా ఆ దరఖాస్తులకు మోక్షం కలుగుతుందన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర



ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ చట్టం రూపొందించిందన్నారు. ఇందులో తహసీల్దార్ స్థాయి నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవ



చ్చని తెలిపారు. భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



# రజతోత్సవం.. మరో చరిత్ర

## బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్కతుర్తిలో ఏర్పాట్ల పరిశీలన

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** బండెన బండి కట్టి 16 బండ్లు కట్టి పల్లె పల్లె దండై కదిలి లక్షలాదిగా బీఆర్ఎస్ భారీ బహిరంగ రజతోత్సవ పండుగకు తరలిరావాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ సమాజానికి పిలుపునిచ్చారు. బుధవారం వారం ఆయన రజతోత్సవ మహా సభకు జరుగుతున్న ఏర్పాట్లను బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మంత్రులతో కలిసి పరిశీలించారు. అనంతరం సభ వేదిక వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ భారీ బహిరంగసభ ఏ రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నది కాదు టీఆర్ఎస్ స్థాపించి 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జరుగుతున్న సభాని అన్నారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టుకుంటూ వచ్చాయి. కనుమరుగైపోయాయి కానీ చివరి దాకా నిలబడవి రెండు పార్టీలు మాత్రమే అని అన్నారు. ఒకటి స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన టిడిపి మరో పార్టీ కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. రజతోత్సవ భారీ బహిరంగ సభకు కొద్ది రోజుల సమయం ఉంది పల్లె పల్లె కదిలి లక్షలాదిక తరలివచ్చి సభను విజయవంతం చేయాలని యావత్ తెలంగాణ సమాజాన్ని కోరారు. రజతోత్సవ సభకు రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ సౌకర్యం హన్మకొండ వైపు నుంచి వాహనాలు సుర వైన్స్ వైపు హుజురాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎమ్మార్వో కార్యాలయం వైపు సిద్దిపేట నుంచి వచ్చే వాహనాలు ఇంద్రనగర్ లో మూడు చోట్ల కలిపి సుమారుగా 800 ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం తోపాటుగా 250ఎకరాలలో సభ వేదిక ప్రాంగణం ముందు జనాలు కూర్చునే విధంగా సుమారు రెండు నుంచి మూడు లక్షల మందికి కల్పించామని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో సభకు వచ్చే జనాలు సేద తీర్చడం కోసం పది లక్షల వాటర్ బాటిల్స్ పది



లక్షల మజ్జిక ప్యాకెట్లను అవసరమనుకుంటే ఇంకెక్కువనైనా సమకూర్చే విధంగా ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. వేదిక చుట్టుపక్కల 10 నుంచి 20 చోట్ల 50 పడకలతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని అత్యవసరంగా 15 ఎమర్జెన్సీ అంబులెన్స్ కూడా ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తూనే మరి ఏమైనా తీర సమయానికి కరెంటును కోత పెడితేదేమోనన్న ఉద్దేశంతో 240 జనరేటర్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఇప్పటికే సూర్యపేట, వర్ధన్నపేట, తొర్రూర్ ప్రాంతాల నుండి వందలాదిగా రైతులు బండ్లు కట్టుకొని బయలుదేరారని ఇదంతా స్వచ్ఛతంగా రైతులే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతో బయలుదేరారని అన్నారు. జరగబోయే రజతోత్సవ భారీ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా 15 లక్షల నుంచి జనాలు స్వచ్ఛతంగా రాబోతున్నారని ఇప్పటికే వాహనాలు సమకూర్చుకోవడం తోపాటు ఇంకా ఎక్కువ కూడా ఏర్పాటు చేయమని సందేశాలు పంపుతున్నారని అన్నారు. సభ నిర్వహణ చక్కగా అంగరంగ వైభోగంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### హాట్ టాపిక్ గా హరీష్ రావు ఫొటో

సభ ఏర్పాట్లను పరిశీలన కోసం వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోసం చుట్టూ పక్కల ముఖ్య నాయకులు సభ వేదిక వద్దకు కేటీఆర్ రాక కోసం ఎదురు చూస్తున్న తరుణంలో సభ వేదిక ముందు బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలంటూ ఏర్పాటు చేసిన ఫోటోలలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఫొటో లేకపోవడంతో వచ్చిన జనం ఆశ్చర్యానికి గురయ్యారు. సభ పనులు నెల రోజుల నుంచి జరుగుతున్నప్పటికీ ఏ ఒక్క రోజు కూడా హరీశ్‌రావు పరిశీలనకు రాలేదు. అసలు పార్టీలో ఏం జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు గుసగుసలాడారు.

### కౌశిక్ రెడ్డి బెదిరింపులు నిజామే?

కేటీఆర్ ప్రెస్ మీట్ అనంతరం విలేకరు అన్నలు ఏమైనా సందేశాలు ఉన్నాయా ఉంటే అడగండి అని అడగడంతో ఒక విలేకరి భారీ బహిరంగ సభకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజరాబాద్ సమీపంలోని ఓ గ్రానైట్ వ్యాపారని రూ.50 లక్ష డిమాండ్ చేసినట్టు వార్తలు వస్తున్నాయంటూ అడిగాడు. ఇందుకు కేటీఆర్ ఈ విధంగా సందేశం ఇచ్చారు రేవంత్ రెడ్డి. ఆయన చేసే పిట్ట కాకమ్మ కథలన్నీ అందరికి తెలుసు పల్లె పల్లె స్వచ్ఛదంగా రాబోతున్న జనాలను తప్పుదు పట్టించడం కోసం ఆడోదు.. ఆడోదు మోపై తప్పుదు సంకేతాలు ఇస్తారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై వస్తున్నటువంటి వార్తలు అవాస్తవమని కేటీఆర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రెడ్యా నాయక్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బాలమల్లు, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్ శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, గండ్ర వెంకటరమణారెడ్డి, వోడితల సతీష్ కుమార్, చల్ల ధర్మారెడ్డి, గెల్లు శ్రీనివాస్, వాసు దేవ రెడ్డి, జోరిక రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## జనగామ కోర్టుకు పొన్నాల లక్ష్మయ్య

జనగామ జిల్లా ఉద్యమ కేసులో భాగంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బుధవారం జనగామ జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు జేఏసీ నేతలు ఆరుట్ల దశమంత రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తదితరులు ఉన్నారు. - మన చౌరాస్తా, జనగామ

General News



# తేమ శాతం రాగానే కొనాలి

- అకాల వర్షా లకి జాగ్రత్త లు తీసుకోవాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండలం లోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు కల్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ధాన్యం ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.. కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని.. కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. పర్యవేక్షణలో ఆర్డీఓ గోపీరామ్, మండల తహసీల్దార్ రవీందర్, ఐకేపీ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం పరిశీలించారు. సెయింట్ మేరీ స్కూల్‌కు వెళ్లే దారి లో.. రంగప్ప చెరువు నుంచి హైదరాబాద్ రోడ్ మీదుగా గార్ల కుంటకి వెళ్లే వరద కాలువ నిర్మాణం పనులు త్వరగా పూర్తి కావాలని.. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే దయా నిలయంలో ప్రాంతంలో నిర్మిస్తున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించి అట్టి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ పాల్గొన్నారు.






## ఐకేపీ కేంద్రాల్లో హమాలీ కార్మికులు, రైతుల అవస్థలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలో పలు గ్రామాలలో ఐకేసీ సెంటర్లలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్నా కనీస వసతులు తాగునీరు, పనిచేస్తున్న సమయంలో హామలిలకు ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్సకు అవసరమైన సామాగ్రి లేకపోవడం విచారకరం. వడ్లు కాంటలు పెట్టి లోడ్ చేసేందుకు లారీల కోసం హామాలి కార్మికులు, రైతులు ఎదురుచూసే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం విచారకరం. గ్రామాలలో కొనుగోలు కేంద్రం ప్రారంభమైనా కొద్దిరోజులే అవుతున్నా లారీలు సరైన సమయంకు రాక వర్షాలు పడుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హమాలీ సంఘం వారు కాంటలు పూర్తిచేసి లారీల కోసం రోజు మొత్తం మార్కెట్లోనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఐకేపీ సెంటర్లో పనిచేసే సీఏలు, లారీ సంఘం వారు సమన్వయం చేసుకొని సకాలంలో కొనుగోళ్ళను వేగవంతం చేసి లారీలు వచ్చే విధంగా ఉన్నత అధికారులతో మాట్లాడాలని రైతులు, హామాలీ సంఘం వారు కోరుతున్నారు.



## పుస్తె మట్టేల పంపిణీ

**బచ్చనపేట, మన చౌరాస్తా :** పోచన్నపేట బీఎంసీయూ పరిధిలో ఎంపీఐ ఓబుల్ కేశవాపూర్ పాల కేంద్రానికి పాలు పోస్తున్న దాసరి అంజమ్మ, నర్సిరెడ్డి కూతురు వివాహం సందర్భంగా కరీంనగర్ డైరీ వారు పుస్తె మట్టెలు స్కీం ద్వారా వారి కుటుంబానికి పెళ్లి మండపంలో పుస్తె మట్టేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ సీనియర్ సూపర్వైజర్ సిర్ర కరుణాకర్ రెడ్డి, పోచన్నపేట బీఎంసీయూ ఇన్‌చార్జి పోచంపల్లి శివ కుమార్, సూపర్ వైజర్ కామిడి దీలిప్ రెడ్డి, ఎంపీఐ ప్రెసిడెంట్ నిమ్మల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో యంత్ర పూజ

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మొదటి యంత్ర పూజ నిర్వహించారు. జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మారపాక కిషన్, మారపాక రాజయ్య, మారపాక యాదయ్య, సోమయ్య, వైయస్ ఏలియా, మారపాక ప్రభాకర్, అనంతపురం యాదయ్య, శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రాములు, నాగరాజు, ఈశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పోషణపక్ష సంబరాలు

స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా : జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన పోషణపక్ష కళాజాత సంబరాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు గర్భిణీలకు సామూహిక శ్రీమంతం, పోషక ఆహారం, త్రాగునీరు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీ, పిల్లల ఆటపాటలు మొదలైన కార్యక్రమాల నిర్వహణతో పోషణ పక్ష సంబరాలు ముంచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఏపీఎం కుమారస్వామి, అంగన్వాడీ టీచర్లు మునిగల రాణి, ప్రభ, స్వరూప, సువర్ణ ఐకెపి, మునిసిపల్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

Local News

# నెల్లుట్ల శివారులో యక్సిడెంట్

## ఒకరు మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు






**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల శివారులో బుధవారం ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. లింగాలఘణపురం ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నారాపల్లికి చెందిన తీగల శ్రీధర్ తన కారులో తండ్రి సోమనర్సయ్య, తల్లి అన్నపూర్ణ, భార్య దీపికతో కలిసి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఓ పెళ్లి వేడుకకు వెళ్లి.. తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో నెల్లుట్ల శివారులోకి రాగానే ఎదురుగా బైక్‌పై వస్తున్న రామగోని హరీశ్‌ను కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి ఎదురుగా ఆగి ఉన్న లారీకిపైకి దూసుకెళ్లి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవింగ్ చేస్తున్న శ్రీధర్‌కు స్వల్పంగా తల్లిదండ్రులు సోమనర్సయ్య, అన్నపూర్ణ, భార్య దీపికతో పాటు బైకిస్టు హరీశ్ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్సనిమిత్తం క్షతగాత్రులను స్థానికులు ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమనర్సయ్య (80)




మృతి చెందాడు. మెరుగైన చికిత్స కోసం శ్రీధర్, అన్నపూర్ణ, దీపికతో పాటు హరీశ్‌ను హైదరాబాద్‌కు తరలించారు. లింగాలఘణపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపడుతున్నారు.

# పంచాయతీ ఉద్యోగుల సమస్యలపై పోరాటం

## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు సంఘటితంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఉద్యోగుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఏళ్ల తరబడి వెట్టి చాకిరి చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. మల్టీ పర్పస్ విధానంతో కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏఏ హోదాలో పని చేస్తున్నారో వారు పని చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. అందుకే మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, జీవో 51 ని వెంటనే రద్దు చేయాలన్నారు. అదే విధంగా పంచాయతీల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కారోబార్లు, బిల్కలెక్టర్లుగా పని చేస్తున్న వారందరికి ప్రత్యేక స్టేటస్ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వడదెబ్బతో కార్మికురాలు మృతి

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికురాలు పులి రమ వడదెబ్బతో మంగళవారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... పులి రమ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలీగా పనిచేస్తున్నది. వడదెబ్బ తాకి రెండు రోజుల క్రిందట హనుమకొండలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ తగిన న్యాయం చేయాలని కోరారు.






# అవినీతికి నిలయంగా చిల్పూర్ తహసీల్దార్ కార్యాలయం

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని సిపిఎం మండల కార్యదర్శి సాధం రమేష్ ఆరోపించారు. బుధవారం సిపిఎం మండల కమిటీ సమావేశం ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు రైతుల అమాయకత్వం ఆసరాగా చేసుకొని వారి భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి నుండి డబ్బులు దండు కోవడమే లక్ష్యంగా ఎంచుకొని చిల్పూర్ (రెవిన్యూ)తహసీల్దార్ లక్షలాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. దానికి నిదర్శనం ఇటీవల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ 26 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన సంఘటన గుర్తు చేశారు. కళ్యాణి లక్ష్మి. అప్లికేషన్ కోసం రూ. 3 వేలు, విద్యార్థుల సర్టిఫికెట్ కోసం రూ.1 వెయ్యి, రైతులు పోలియో పహాణి కోసం వెళ్తే రూ. 1 వెయ్యి నుండి 3 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రానికి చెందిన భార్య భర్తల మధ్య తగదా ఉన్న భూమి వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని నిలదీసినందుకు ఆరుగురు రైతులపై తాసిల్దార్ కేసు పెట్టిన విషయాన్ని రమేష్ గుర్తు చేశారు. చిల్పూర్ గుట్ట దేవాదయ భూమి 229 సర్వేలో దాదాపు 300/ ఎకరాలకు పైన ఉన్న భూములు అన్యాక్రంతం అవుతున్నాయి పలుమార్లు వినతిపత్రం ఇచ్చినా తాసిల్దార్ స్పందించలేదు అన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకే డబ్బులు వసూలు చేస్తున్నట్లు క్రింది స్థాయి అధికారులు ఆరోపించడం నిజమే అన్నారు. తాసిల్దార్, టైపిస్టు బ్యాంక్ డీటేల్స్ ను ఏసీబీ అధికారులు పరిశీలిస్తే రెవిన్యూ అధికారుల బాగోతం బయటపడుతుంది అన్నారు. ఈ సమావేశంలో మండల కమీటి సభ్యులు ప్రభాకర్, శ్రావణ్, రవి తదితరులు పాల్గొన్నారు.